Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 23 ] AMARAVATI, MONDAY, 19th SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th September, 2022.

## L. A. Bill No. 23 of 2022

### A BILL FURTHER TO AMEND THE AHDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES ACT, 1964.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy- Third year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Co-operative Societies (Amendment) Act, 2022; Short title and commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Co-operative Societies Act, 1964, (hereinafter referred to as the Principal Act), in section 2,- Amendment of section 2.

(i) after clause (i-a), the following shall be inserted, namely,- Act No. 7 of 1964.

"(i-b) Impact Investor' means individuals, companies, organizations, and fund investors with an established track record of working with social enterprises and are willing to invest in a society with an intention to generate a measurable, beneficial social or environmental impact alongside a financial return. The minimum investment shall be Rs. 50 lakhs which shall be within 50% of total

paid-up share capital of that society, over and above of which shall be as a grant.".

(ii) after clause (j-iv), the following shall be inserted, namely,-

"(j-v) 'Non-loanee member' means a member who has not availed any service as loan from the society.".

(iii) after clause (1), the following shall be inserted, namely,-

"(1-i) 'RBK' means Rythu Bharosa Kendra established by State Government as a one stop solution for the benefit of farmers to avail services as per their needs.".

Amendment of section 12.

3. In the Principal Act, in section 12, in sub-section (1), after the words "A society may" the words "only after the previous approval of the Registrar if having Government dues", shall be inserted.

Amendment of section 13.

4. In the Principal Act, in section 13, in sub-section (3), in sub-clause (ii), after the words and expression " in whole or in part" the words and expression "done after approval of the Registrar in case with Government dues" shall be inserted.

Amendment of section 20.

5. In the Principal Act, in section 20, under sub-section (2), after the existing proviso, the following proviso shall be added, namely,-

"Provided that the society may invite participation of impact investors through appropriate financial instruments as may be prescribed in their byelaws.".

Amendment of section 26.

6. In the Principal Act, in section 26, after the existing proviso, the following proviso shall be added, namely, -

"Provided further that in the case of a cooperative Urban Bank individual share holding of a member shall not exceed **one twentieth** of total paid up Share Capital of the Bank.".

Amendment of section 31-A.

7. In the Principal Act, in section 31-A, after sub-section (23), the following shall be added, namely,-

"(24). Review achievements vis-a-vis business plans at least quarterly,".

Amendment of section 34.

8. In the Principal Act, for sub-section (6), the following shall be substituted , namely, -

"(6) Where a society is indebted to any financing bank, the Registrar shall, before taking any action under sub-section (1) in respect of that society, consult the financing bank by giving 15 working days' time and may consider it to arrive at his opinion.

Provided further that in case no response is received by the Registrar within the time specified above, it will not preclude him from taking further action.".

**9.** In the Principal Act, in section 50, Amendment of section 50.

(i) in sub-section (1),

(a) the existing proviso shall be numbered as third proviso.

(b) in the third proviso as so numbered for the words "provided that" the words "provided also that" shall be substituted.

(c) Before the third proviso as so numbered above, the following provisos shall be inserted, namely:-

"Provided that in case of a Primary Agricultural Cooperative Credit Society, concurrent audit shall also be , done in addition to the final Audit of the accounts of the society, as per the guidelines prescribed by the Chief Auditor.

Provided further that the Primary Agricultural Cooperative Credit Society can opt either for audit by department or a Chartered Accountant for conduct of such audits. In case, the society opts audit by the Department for final audit for a particular financial year, it shall be mandatory to get the concurrent audit done by the Chartered Accountants for that particular financial year and vice versa.".

(ii) for sub- section (4), the following shall be substituted, namely,-

"(4) The final audit shall be completed within a period of three months in case of Primary Agricultural Cooperative Credit Society. It shall be done within a period of six months in case of other societies from the close of the Co-operative year of the registered society concerned and such other further period not exceeding six months as the Chief Auditor may permit for reasons to be recorded in writing.".

**10.** In the principal Act, in section 115-D, Amendment of section 115-D

(i) in sub-section (1),-

(a) for clause (a), the following shall be substituted, namely,-

"(a) An associate member who is an individual or a group depositor holding a minimum deposit of Rs.2,500/- (Rupees Two

Thousand and Five Hundred only) in scheduled areas or a higher sum as may be prescribed and Rs. 10,000/- (Rupees **Ten Thousand only)** in other than scheduled areas for a continuous period of twelve months preceding the date of notification of election in Primaiy Agricultural Co-operative Credit Society shall have full voting rights.".

(b) after clause (c), the following clause shall be added, namely,-

"(d) "A non-loanee member of PACS having transacted a, minimum business, other than Deposits and advances, of Rs. 10,000/- in the period of 12 months preceding the date of election notification shall have full voting rights.".

(ii). in sub-section 2,-

(a) for clause (v), the following shall be substituted, namely,-

"(v) Internal control systems, appointment of Auditors for both concurrent audit and final audit and compensation for the audit.".

(b) after clause (v), as so amended the following new clause shall be added, namely,-

"(vi) With respect to personnel policies of DCCBs may constitute a common category of General Manager and Deputy General Manager cadres of District Cooperative Central Banks, region wise, subject to guidelines issued by the Apex Bank from time to time.".

(iii). in sub-section (15), after clause (b), the following shall be added, namely,-

"(c) Before superseding the committee, an opportunity shall be provided to the committee for making its •representation.".

(iv). in sub-section (19),-

(a) The existing provision shall be numbered as clause (b).

(b) Before clause (b), as so renumbered, the following shall be inserted, namely,-

" (a) For the purpose of selecting Chief Executive Officers of District Cooperative Central Banks, a Common Selection Committee shall be adopted at the State level comprising the President of the State Cooperative Bank, Managing Director of State Cooperative Bank, Registrar and Chief General Manager, NABARD along with two subject experts which will empanel . sufficient number of candidates in accordance with the vacancies that will arise in

District Cooperative Central Banks in the following year. A panel of selected candidates shall be maintained and reviewed for addition or deletion periodically and fresh selection process conducted once in a year. A District Cooperative Central Bank in need of Chief Executive Officers shall be free to choose any one among them.".

(v) for sub-section (20), the following shall be substituted, namely,-

" (20) There shall be co-option of professionals on the Managing Committee of the PACS/ DCCB/ APCOB with voting rights in the committee meetings but shall not have voting right in any election or in no confidence motion.

Provided further that the representative of financing bank of respective CCS shall be nominated by that respective financing bank as prescribed.

Provided that the CEO of the concerned CCS shall be the Ex-Officio member* The representatives of financing bank nominated to it's affiliated lower tier society shall have voting right in the committee meetings, but shall not have voting right in any election or in the no confidence motion.".

**11.** In the principal Act, after section 115-D, the following new section shall be added, namely,- Addition of new section 115-E.

**"115-E:**-Integration of Rythu Bharosa Kendras(RBKs) with the CCS and primarily with Primary Agricultural Cooperative Credit Societies (PACS):- Notwithstanding anything contained in the Act, the following provisions shall apply for integration of RBKs:-

(1) The cooperative credit structure in the State shall work in integration with Rythu Bharosa Kendras (RBKs) working at village level.

(2) All the Rythu Bharosa Kendras (RBKs) to be geographically mapped with Primary Agriculture Cooperative Credit Societies (PACS) of that area for providing credit services to farmers and providing related information to PACS.

(3) For smooth functioning of the integration, the Registrar may issue necessary guidelines in this regard from time to time.

**12.** In the principal Act, in section 123, at the end of portion, after the words "this Act", the following shall be added, namely,- Amendment of section 123.

"Subject to the guidelines prescribed.".

## STATEMENT OF OBJECTS AND REASONS

The performance of Credit Cooperative Societies, Marketing Societies etc. was reviewed by the Government and upon observing their poor performance, losing relevance to the present day needs of people and most of them suffering with losses, to develop them in line with Government mandate to revive Cooperatives, it was instructed to award study of Cooperatives by a consultancy and take steps to revive the Cooperative Societies serving to the needs of the farmers in rural areas. As such, study was awarded to the NABARD Consultancy services Pvt. Ltd., Hyderabad (NABCONS), which conducted study and made their recommendations that were presented to the Government which in turn instructed the department to cariy out amendments required to bring in reforms so that the societies get revived.

After several discussions with the stakeholders, department etc; the NABCONS team recommended certain reforms in Governance, business development, audit, legal aspects, technology to revive the Cooperatives in the State as such, the amendments are proposed.

As per the Learned Advocate General opinion, new definitions are proposed to Section 2 of APCS Act, 1964 to invite more investments in a society to strengthen the finance base and also keeping in view of social & environmental impacts and also to strengthenUie overall cooperative movement by integrating the DCCBs, PACS with the RBKs.

To ensure safety of Government funds before transferring the assets and liabilities, it is proposed in Section 12 (1) to incorporate "only after the previously approval of the Registrar if having Government dues" before society makes a resolution. Similarly, before transferring the assets and liabilities also, a mandatory step to take prior approval is proposed at Section 13 (3) (c) (ii).

Basing on the recommendations, provision is suggested at Section 20 of the Act to invite impact investors with an intention to

encourage investment by interested members.

To restrict the holding of shares by individual member of Cooperative Urban Bank to 5%, a proviso is proposed to insert in the Section 26 of APCS Act, 1964 based on the RBI Circular No.25/ 09.18.200/2013-14, dt:01.10.2013.

With a view to see that Managing Committee focuses more on improving business with periodical reviews ' on their targets, amendment proposed to Section 31-A of the Act.

Before superseding a committee of a society, it is proposed to consult its financing bank by giving 1 day time but may not be binding on the Registrar as Such, amendment is proposed to Section 34 of the Act.

For good and effective Audit of accounts, suggested to improve professional Audit, coverage and effectiveness. The recommendation to introduce concurrent audit to PACS and to complete final audit within 3 months is proposed to arrest any Irregularities and plug leakages timely and therefore Section proposed for amendment.

To make the members of the PACS more participative and make them eligible to participate in elections in a democratic manner, amendment is proposed to Section 115-D by reducing mandatory period to hold deposits and also considering diversification plans of PACS for extending non-credit business. Also, voting rights proposed to non-loance member having transacted minimum business with PACS.

For transferring and utilizing the management skills and expertise of senior officers of the DCCBs, a common categoiy of DGMs and GMs is proposed which gives exposure to the staff underneath and helps in capacity building. As per the recommendation, the composition of the state level Selection Committee is proposed who shall Select the CEOs of the DCCBs and maintain a panel.

To bring in Professionalism in policy making by the Committees of Cooperative Credit Societies and Marketing Societies. Professional

Directors are suggested to be taken on board which helps in quality checks and control with their voting right now provided.

Since, NABCONS recommended for issue of guidelines to use the powers by Government and the existing provision enable to exempt only Societies or class of Societies but not individuals etc. As such, it is proposed to amend Section 123 of the Act.

In the minutes of meeting dt:24.02.2022 chaired by the Hon'ble Chief Minister given instructions for integration of instructions, RBK, PACS and DCCBs in cooperative credit structure for providing complete range of credit services to the farmers through PACS. The Task force Committee, so constituted on integration, approved the proposal for including professionals in the Managing Committees of Cooperatives.

Composing the Board of Directors of PACs & DCCBs with professionals improves the quality of Governance which in turn strengthens the cooperative credit societies to compete with commercial banks and RRBs.

Therefore, the Bill seeks to give effect to the above measure.

**SRI KAKANI GOVARDHAN REDDY,**
MINISTER FOR AGRICULTURE, CO-OPERATION,
MARKETING & FOOD PROCESSING
GOVERNMENT OF ANDHRA PRADESH.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 5, 8, 9 and 10 of the Bill authorize the Government to issue notification in respect of the matters specified therein and generally to carry-out the purposes of the Act.

As such, the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**SRI KAKANI GOVARDHAN REDDY,**
MINISTER FOR AGRICULTURE, CO-OPERATION,
MARKETING & FOOD PROCESSING.
GOVERNMENT OF ANDHRA PRADESH.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**SRI KAKANI GOVARDHAN REDDY,**
MINISTER FOR AGRICULTURE, CO-OPERATION,
MARKETING & FOOD PROCESSING.
GOVERNMENT OF ANDHRA PRADESH.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Lagislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, సెప్టెంబరు నెల, 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022 లోని 23వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంక్షిప్త నామము మరియు ప్రారంభము.

(2) ఇది, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 (ఇందు ఇటుపిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1964లోని 7వ చట్టము.

(i) ఖండము (i-ఎ) తరువాత, ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(i-బి) 'ప్రభావిత పెట్టుబడిదారు' అనగా సామాజిక వ్యవస్థలతో పని చేస్తున్నట్లుగా నిరూపిత ట్రాక్ రికార్డు కలిగివుండి మరియు ఆర్థిక లబ్ధితోపాటు కొలబద్ధమైన, లాభదాయకమైన సామాజిక లేదా పర్యావరణ ప్రభావమును కల్పించు ఉద్దేశముతో సంఘములో పెట్టుబడి పెట్టేందుకు హితము కలిగిన వ్యక్తులు, కంపెనీలు, వ్యవస్థలు మరియు నిధి పెట్టుబడిదారులు అని అర్థము. కనీస పెట్టుబడి రూ. 50 లక్షలు ఉండవలెను. ఇది సంఘము పెట్టుబడి పెట్టిన మొత్తం వాటా మూలధనములో 50 శాతము మరియు ఆపై మేరకు గ్రాంటు రూపములో ఉండవలెను.".

(ii) ఖండము (జె-iv) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(జె-v) 'రుణగ్రహీతేతర సభ్యుడు' అనగా సంఘము నుండి రుణము రూపములో ఎటువంటి సేవను ఉపయోగించుకొనని సభ్యుడు అని అర్థము.";

(iii) ఖండము (ఎల్) తరువాత, ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(ఎల్-i) 'ఆర్‌బీకె' అనగా రైతుల అవసరాల మేరకు సేవలను వినియోగించుకొనుటకై వారి ప్రయోజనార్థం ఒకేచోట వాటిని పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వముచే స్థాపించబడిన రైతు భరోసా కేంద్రము అని అర్థము.".

3. ప్రధాన చట్టములోని 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో, "ఒక సంఘము" అను పదముల తరువాత "ప్రభుత్వ బకాయిలు కలిగి ఉన్నట్లయితే, రిజిస్ట్రారు యొక్క పూర్వ ఆమోదము పొందిన తరువాత మాత్రమే" అను పదములను చొప్పించవలెను. 12వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని ఉప-ఖండము (ii)లో "పూర్తిగా గాని లేదా అందులో భాగముగా గాని" అను పదములు మరియు పదబంధమునకు బదులుగా "ప్రభుత్వ బకాయిలు ఉన్నప్పుడు రిజిస్ట్రారు యొక్క ఆమోదము తరువాత చేయబడవలెను" అను పదములు మరియు పదబంధమును చొప్పించవలెను. 13వ పరిచ్ఛేదమునకు సవరణ.

20వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టములోని 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రస్తుతమున్న వినాయింపు తరువాత, ఈ క్రింది వినాయింపు చేర్చవలెను, అదేదనగా,-

"అయితే, వారి యొక్క ఉపనియమావళిలో విహితపరచబడునట్టి సముచితమైన ఆర్థిక వస్త్రాల ద్వారా ప్రభావిత పెట్టుబడిదారుల భాగస్వామ్యమును సంఘము ఆహ్వానించవచ్చును.".

26వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టములోని 26వ పరిచ్ఛేదములో ప్రస్తుతమున్న వినాయింపు తరువాత ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అంతేకాకుండా, పట్టణ సహకార బ్యాంకు విషయంలో సభ్యుని వ్యక్తిగత వాటా మొత్తం, చెల్లించిన బ్యాంకు వాటా మొత్తం మూలధనంలో ఇరవైయవ వంతుకు మించరాదు.".

31-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టము యొక్క 31-ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (23) తరువాత, ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"(24) కనీసము త్రైమాసికముగా సాధించిన విజయాలు ముఖాముఖి వ్యాపార ప్రణాళికలను పునఃసమీక్షించుట.".

34వ పరిచ్ఛేదమునకు సవరణ.

8. ప్రధాన చట్టము యొక్క ఉప-పరిచ్ఛేదము (6)నకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(6) ఒక సంఘము ఏదేని ఆర్థిక సహాయ బ్యాంకుకు ఋణపడి ఉన్నపుడు, రిజిస్ట్రారు, ఆ సంఘమునకు సంబంధించి, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏదేని చర్యను చేపట్టుటకు ముందు, 15 పని దినముల సమయము ఇచ్చి, ఆర్థిక సహాయ బ్యాంకును సంప్రదించి, తన అభిప్రాయమునకు వచ్చుటకై దానిని పర్యాలోచించవచ్చును:

అంతేకాక, పైన పేర్కొనబడిన సమయము లోపల రిజిస్ట్రారు నుండి ఎటువంటి ప్రతిస్పందన రానపుడు, తదుపరి చర్యను తీసుకొనుట నుండి అతనిని అది నిరోధించదు.".

50వ పరిచ్ఛేదమునకు సవరణ.

9. ప్రధాన చట్టము యొక్క 50వ పరిచ్ఛేదములోని,

(i) ఉప-పరిచ్ఛేదము (1)లో,

(ఎ) ప్రస్తుతమున్న వినాయింపునకు మూడవ వినాయింపుగా సంఖ్యను వేయవలెను.

(బి) ఆ విధముగా సంఖ్య వేయబడిన మూడవ వినాయింపులో గల "అయితే" అను పదములకు బదులుగా "అయితే ఇంకనూ" అను పదములను ఉంచవలెను.

(సి) పైన ఆ విధముగా సంఖ్య వేయబడిన మూడవ వినాయింపునకు ముందు, ఈ క్రింది వినాయింపులను చొప్పించవలెను, అవేవనగా,-

"అయితే, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము విషయములో విహితపరచబడినట్టి మార్గదర్శక సూత్రముల ప్రకారము సంఘము లెక్కల తుది ఆడిటుకు అదనముగా ప్రధాన ఆడిటరుతో ఏకకాలిక ఆడిటును కూడా చేయించవలెను.

అయితే ఇంకనూ అట్టి ఆడిట్లు శాఖ ద్వారా నిర్వహించబడాలా లేదా చార్టర్డు అక్కౌంటెంటు ద్వారా నిర్వహించబడాలా అనే విషయమును ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము ఎంచుకొనవచ్చును. ఒక ప్రత్యేక ఆర్థిక సంవత్సరమునకు తుది ఆడిటును సదరు శాఖ ద్వారానే నిర్వహించబడేందుకు అ సంఘము ఎంచుకొనిన సందర్భములో ఆ ప్రత్యేక ఆర్థిక సంవత్సరమునకు మరియు విపర్యయంగా ఏకకాలిక ఆడిటును, చార్టర్డు అక్కౌంటెంటు ద్వారానే చేయించుట తప్పనిసరి కావలెను.".

(ii) ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(4)ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము విషయములో, మూడు మాసముల కాలావధి లోపల తుది ఆడిటును పూర్తి చేయవలెను. సంబంధిత రిజిస్ట్రీకృత సంఘము యొక్క సహకార సంవత్సరము ముగింపు నుండి, ఇతర సంఘముల విషయములో ఆరు మాసముల కాలావధి లోపల అది పూర్తి చేయబడవలెను మరియు అట్టి ఇతర తదుపరి కాలావధి, వ్రాతపూర్వకముగా రికార్డు చేయబడదగు కారణములపై ప్రధాన ఆడిటరు అనుమతించదగునట్లుగా ఆరు మాసములకు మించరాదు.".

10. ప్రధాన చట్టము యొక్క 115-డీ పరిచ్ఛేదములోని,- 115-డీ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(ఎ) ఖండము (ఎ)కు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(ఎ) ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములోని ఎన్నిక అధిసూచన తేదీకి పూర్వము పన్నెండు మాసముల నిరంతర కాలావధి అనుసూచిత ప్రాంతాలలో కనీస డిపాజిటు రూ.2,500/-లు క్రింద (రెండువేల మరియు ఐదు వందల రూపాయలు మాత్రమే) లేదా విహితపరచబడునట్లు ఎక్కువ మొత్తమును కలిగివున్న లేదా అనుసూచిత ప్రాంతాలు కాని ఇతర ప్రాంతాలలోని రూ.10,000/-లు (పదివేల రూపాయలు మాత్రమే) కలిగివున్న వ్యక్తి లేదా గ్రూపు డిపాజిటరు అయిన సహ సభ్యుడు పూర్తి ఓటు హక్కును కలిగివుండవలెను.".

(బి) ఖండము (సి) తరువాత, ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(డి) ఇతర డిపాజిట్లు మరియు అడ్వాన్సులు కాకుండా, ఎన్నిక అధిసూచన తేదీకి ముందు 12 మాసముల కాలావధిలో రూ.10,000/-లు కనీస వ్యాపారమును నిర్వహించిన పీఏసిఎస్ యొక్క రుణగ్రహేతర సభ్యుడు పూర్తి ఓటింగు హక్కులు కలిగి ఉండవలెను.".

(ii) ఉప-పరిచ్ఛేదము (2)లో,

(ఎ) ఖండము (v)నకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(v) అంతర్గత నియంత్రణ విధానములు, ఏకకాలిక ఆడిటు మరియు తుది ఆడిటు రెండింటి కొరకు ఆడిటర్ల నియామకము మరియు ఆడిటు కొరకు పరిహారము.".

(బి) ఆ విధముగా సవరించబడిన ఖండము (v) తరువాత, ఈ క్రింది క్రొత్త ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(vi) డిసిసిబిల యొక్క సిబ్బంది విధాన నిర్ణయములకు సంబంధించి, ఆయా సమయములందు అపెక్స్ బ్యాంకు ద్వారా జారీచేయబడు మార్గదర్శకములకు లోబడి, ప్రాంతాల వారీగా, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల యొక్క జనరలు మేనేజరు మరియు డిప్యూటీ జనరలు మేనేజరు కేడర్లకు ఉమ్మడి కేటగిరీని ఏర్పాటు చేయవచ్చును.".

(iii) ఉప-పరిచ్ఛేదము (15)లోని ఖండము (బి) తరువాత, ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"(సి) కమిటీని రద్దుచేయుటకు ముందుగా, అది తన విన్నపమును తెలియజేయుటకు సదరు కమిటీకి అవకాశము నీయవలెను.".

(iv) ఉప-పరిచ్ఛేదము (19)లో,-

(ఎ) ప్రసుత్తమున్న నిబంధనకు ఖండము (బి)గా సంఖ్య వేయవలెను.

(బి) ఆ విధముగా తిరిగి సంఖ్య వేయబడిన ఖండము (బి)కి ముందు, ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(ఎ) జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల యొక్క ముఖ్య కార్యనిర్వాహక అధికారుల ఎంపిక నిమిత్తము ఇద్దరు విషయవస్తు నిపుణులతో సహా రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు, రాష్ట్ర సహకార బ్యాంకు మేనేజింగు డైరెక్టరు మరియు నాబార్డు రిజిస్ట్రారు మరియు ప్రధాన జనరల్ మేనేజరుతో కూడిన రాష్ట్ర స్థాయి ఉమ్మడి ఎంపిక కమిటీ ఏర్పాటు జరుగవలెను. తరువాత సంవత్సరంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకులలో ఖాళీల ననుసరించి తగినంత మంది అభ్యర్థులతో అది జాబితాను రూపొందిస్తుంది. ఎంపిక చేయబడిన అభ్యర్థుల ప్యానెలును నిర్వహించవలెను మరియు నియతకాలికముగా చేర్పు లేదా తొలగింపు నిమిత్తము దానిని పునరీక్షించవలెను మరియు తాజా ఎంపిక ప్రక్రియను సంవత్సరములో ఒకసారి నిర్వహించవలెను. ప్రధాన కార్యనిర్వాహక అధికారుల అవసరము కలిగిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, వారిలో నుండి ఎవరేని ఒకరిని ఎంచుకొనుటకు స్వేచ్ఛను కలిగి ఉండవలెను.".

(v) ఉప-పరిచ్ఛేదము (20)నకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(20) పిఏసిఎస్/డిసిసిబి/ఏపిసిఓబిల యొక్క మేనేజింగు కమిటీలోని వృత్తిపరమైన నైపుణ్యము కలవారికి, కమిటీ సమావేశములలో ఓటుచేయు హక్కుకు కో-ఆప్షన్ ఉండవలెను, అయితే ఏదేని ఎన్నిక లేదా అవిశ్వాస తీర్మానములో ఓటు వేయు హక్కును కలిగివుండరు:

అంతేకాక, ఆయా సిసిఎస్ ఆర్థిక సహాయ బ్యాంకు ప్రతినిధి, విహితపరచబడిన విధముగా ఆయా ఆర్థిక సహాయ బ్యాంకు ద్వారా నామనిర్దేశము చేయబడవలెను:

అయితే, సంబంధిత సిసిఎస్ యొక్క సీఈఓ పదవీరీత్యా సభ్యుడుగా ఉండవలెను. దాని యొక్క అనుబంధ దిగువ శ్రేణి సంఘమునకు నామనిర్దేశము చేయబడినట్టి ఆర్థిక సహాయ బ్యాంకు యొక్క ప్రతినిధులు, కమిటీ సమావేశములలో ఓటువేయు హక్కును కలిగి ఉండవలెను, అయితే వారు ఏవేని ఎన్నిక లేదా అవిశ్వాస తీర్మానములో ఓటువేయు హక్కును కలిగి ఉండరాదు.".

11. ప్రధాన చట్టము యొక్క 115-డీ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది క్రొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,- 115-ఈ అను క్రొత్త పరిచ్ఛేదమును చేర్చుట.

"115-ఈ:- సిసిఎస్‌తోనూ మరియు ప్రధానంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఏసిఎస్)లతోనూ రైతు భరోసా కేంద్రాల ఏకీకరణ:- చట్టములో ఏమి ఉన్నప్పటికినీ, ఆర్‌బీకేల ఏకీకరణకు ఈ క్రింది నిబంధనలు వర్తించవలెను:-

(1) రాష్ట్రంలోని సహకార పరపతి నిర్మాణ స్వరూపము గ్రామ స్థాయిలో పనిచేయుచున్న రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకేల)తో సమైక్యంగా పనిచేయవలెను.

(2) రైతులకు పరపతి సేవలు సమకూర్చేందుకు మరియు పిఏసిఎస్‌లకు సంబంధించిన సమాచారమును సమకూర్చేందుకు, రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికె) అన్నింటిని ఆ ప్రాంతమందలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఏసిఎస్)లతో భౌగోళికముగా గుర్తించవలసి ఉన్నది.

(3) ఏకీకరణ ప్రక్రియ సక్రమముగా జరిగేందుకు, రిజిస్ట్రారు ఆయా సమయములందు ఈ విషయములో అవసరమైన మార్గదర్శక సూత్రములను జారీ చేయవచ్చును.

12. ప్రధాన చట్టము యొక్క 123వ పరిచ్ఛేదములోని చివరి భాగములో "ఈ చట్టము" అను పదముల తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,- 123వ పరిచ్ఛేదమునకు సవరణ.

"విహితపరచబడునట్టి మార్గదర్శక సూత్రములకు లోబడి.".

## ఉద్దేశాలు – కారణాలు

ప్రభుత్వము, పరపతి సహకార సంఘములు, మార్కెటింగు సంఘాలు మొదలైన వాటి పనితీరును పునరీక్షించింది మరియు తద్వారా వాటి పనితీరు చాలా దుర్బల పరిస్థితిలో ఉన్నట్లును, నేటి ప్రజా అవసరాలకు ఏమాత్రము తగని విధముగా ఉన్నట్లు గమనించడమైనది. అంతేకాక వాటిలో చాలా వరకు నష్టాల ఊబిలో చిక్కుకొని పోయినట్లు తెలియవచ్చింది. సహకార సంఘాలను పునరుద్ధరించుటకై ప్రభుత్వ ఆదేశమునకు అనుగుణంగా వాటిని అభివృద్ధి చేయడానికిగాను సంప్రదింపుల ద్వారా సహకార సంఘాల అధ్యయనాన్ని చేపట్టాలని మరియు గ్రామీణ ప్రాంతాలలోని రైతుల అవసరాలను తీర్చుటకు సహకార సంఘాలను పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని ఆదేశించడం జరిగింది. అందు నిమిత్తము సదరు అధ్యయనాన్ని హైదరాబాదులోని నాబార్డు సంప్రదింపు సేవల ప్రైవేటు లిమిటెడ్ (నాబ్‌కాన్స్)కు అప్పగించడం జరిగింది. వారు అధ్యయనం నిర్వహించి తమ సిఫారసులు చేసారు. వాటిని ప్రభుత్వానికి సమర్పించడమయింది దానికి బదులుగా ప్రభుత్వం, సహకార సంఘాలను పునరుద్ధరింపజేయడానికి సంస్కరణల నిమిత్తము ఆవశ్యకమైన సవరణలను చేయడానికి శాఖను ఆదేశించింది.

నాబ్‌కాన్స్ బృందము స్టేక్ హోల్డర్సు, శాఖ మొదలైన వారితో అనేక పర్యాయములు చర్చలు నిర్వహించిన మీదట రాష్ట్రంలోని సహకార రంగాన్ని పునరుద్ధరించేందుకు పాలన, వ్యాపారాభివృద్ధి, ఆడిటు, న్యాయపరమైన అంశాలు, సాంకేతికతలో కొన్ని సంస్కరణలను సిఫారసు చేసింది. ఆ విధంగా సవరణలను ప్రతిపాదించడం జరిగింది.

ప్రాజ్ఞ అడ్వకేటు జనరల్ అభిప్రాయం ప్రకారం ఆర్థిక మూలాన్ని బలోపేతం చేయుటకై సొసైటీలోకి మరిన్ని పెట్టుబడులను ఆహ్వానించుటకు మరియు సాంఘిక మరియు పర్యావరణ ప్రభావములను దృష్టిలో ఉంచుకొని మరియు డిసిసిబిలు, పిఏసిఎస్‌లను ఆర్‌బికెలతో ఏకీకృతం చేయుట ద్వారా సహకార వ్యవస్థను మొత్తంగా పటిష్టవంతం చేయుటకుగాను ఏపిసిఎస్ చట్టము, 1964లోని 2వ పరిచ్ఛేదమునకు కొత్త నిర్వచనములను ప్రతిపాదించడమైనది.

ఆస్తులు మరియు దాయిత్వములను బదిలీ చేయడానికి ముందు ప్రభుత్వ నిధులకు భద్రత ఉండేలా చూడడానికై సంఘము తీర్మానము చేయుటకు ముందుగా "ప్రభుత్వమునకు బకాయిలు ఉన్నయెడల రిజిస్ట్రారు ముందస్తు ఆమోదం తరువాత మాత్రమే" అను అంశమును 12(1) పరిచ్ఛేదములో పొందుపరచుటకు ప్రతిపాదించుట జరిగింది. అదే విధముగా ఆస్తులు మరియు దాయిత్వముల బదిలీకి ముందుగా 13(3)(సి)(ii) పరిచ్ఛేదములో పూర్వ ఆమోదమును తీసుకొనుట తప్పనిసరి చేసేందుకు కూడా ప్రతిపాదించడం జరిగింది.

సిఫారసుల ఆధారముగా, హితము కలిగిన సభ్యుల ద్వారా పెట్టుబడులను ఆకర్షించే ఉద్దేశముతో ప్రభావిత పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు, చట్టము యొక్క 20వ పరిచ్ఛేదమునకు ఒక నిబంధనను చేర్చేందుకు సూచించడం జరిగింది.

పట్టణ సహకార బ్యాంకు వ్యక్తిగత సభ్యుడు వాటాలను కలిగియుండుటను 5 శాతానికి పరిమితం చేయుటకై, 01-10-2013వ తేదీగల ఆర్‌బిఐ సర్క్యులర్ నెం.25/09.18.200/2013-14 ఆధారంగా ఏపిసిఎస్ చట్టము, 1964లోని 26వ పరిచ్ఛేదమునకు ఒక వినాయింపును చొప్పించాలని ప్రతిపాదించడమైనది.

మేనేజింగు కమిటీ, తమ లక్ష్యాలపై నియతకాలిక పునరీక్షణలతో వ్యాపారాభివృద్ధిపై మరింత శ్రద్ధ పెట్టేటట్లు చూడాలనే దృష్టితో చట్టము యొక్క 31-ఏ పరిచ్ఛేదమునకు ఒక సవరణను ప్రతిపాదించుట జరిగింది.

సంఘము యొక్క కమిటీని రద్దు చేయుటకు ముందుగా దాని యొక్క ఆర్థిక సహాయ బ్యాంకునకు ఒక రోజు సమయాన్ని ఇస్తూ దానితో సంప్రదించడానికి ప్రతిపాదించడమైనది. అయితే అది రిజిస్ట్రారును బద్ధుని చేయకపోవచ్చు. అందుచేత చట్టము యొక్క 34వ పరిచ్ఛేదమునకు ఒక సవరణను ప్రతిపాదించడం జరిగింది.

అకౌంట్ల యొక్క స్వచ్ఛమైన మరియు సమర్థవంతమైన ఆడిటు నిమిత్తము, వృత్తిపరమైన ఆడిటు, వర్తింపు మరియు సమర్థత్వమును పెంపొందించేందుకు సూచించడం జరిగింది. పిఏసిఎస్‌కు ఏకకాలిక ఆడిటును ప్రారంభించడానికి మరియు మూడు మాసముల కాలావధిలో తుది ఆడిటును పూర్తి చేయడానికి సిఫారసు ప్రతిపాదించబడింది. అందువలన ఏవేని అవకతవకలను అరికట్టడానికి మరియు సకాలములో లొసుగులను నిరోధించేందుకుగాను పరిచ్ఛేదపు సవరణను ప్రతిపాదించడం జరిగింది.

పిఏసిఎస్ యొక్క సభ్యులు ఇతోధిక సంఖ్యలో పాలుపంచుకొనేందుకు వీలుగా ప్రజాస్వామ్య రీతిలో ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హత పొందేలా వారిని తయారు చేయుటకుగాను మరియు డిపాజిట్లు కలిగివుండే తప్పనిసరి కాలావధిని తగ్గించడం ద్వారా మరియు పరపతేతర వ్యాపారమును విస్తరింపజేసేందుకు పిఏసిఎస్ యొక్క ప్రణాళికల మళ్లింపును పరిశీలించడం ద్వారా 115-డీ పరిచ్ఛేదమునకు ఒక సవరణను ప్రతిపాదించడం జరిగింది. అంతేకాక పిఏసిఎస్‌తో కనీస వ్యాపారాన్ని నిర్వహించిన రుణగ్రహేతర సభ్యులకు ఓటుచేయు హక్కును కూడా కల్పించడానికి ప్రతిపాదించబడింది.

డిసిసిబిల మేనేజిమెంటు నైపుణ్యమును మరియు సీనియరు అధికారుల ప్రావీణ్యత బదిలీకి మరియు వినియోగమునకు సంబంధించి డీజీఎమ్‌ల మరియు జీఎమ్‌లకు ఉమ్మడి కేటగిరీని ప్రతిపాదించడం జరిగింది. తద్వారా క్రింది శ్రేణి సిబ్బందికి ఇతోధికమైన ప్రాబల్యమును పెంపొందించడానికి మరియు సామర్థ్య నిర్మాణంలో సహాయపడడానికి ఎంతో దోహదము కాగలదు. సిఫారసు ననుసరించి, డిసిసిబిల సీఈఓల ఎంపికకు మరియు ఒక ప్యానెల్‌ను నిర్వహించేందుకు, రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ ఏర్పాటును ప్రతిపాదించడము జరిగింది.

సహకార పరపతి సంఘాలు మరియు మార్కెటింగు సంఘాల యొక్క కమిటీల ద్వారా విధాన నిర్ణయాలు తీసుకొనుటలో వృత్తిపరమైన నైపుణ్యాలను తీసుకురావడానికి గాను వృత్తి నైపుణ్యముగల డైరెక్టర్లను తీసుకోవాలని సూచించడమయింది. ఇపుడు సమకూర్చబడిన ఓటుచేయు హక్కుతో నాణ్యతాపరమైన తనిఖీలు మరియు నియంత్రణలో ఇది మరింతగా సహకరించగలదు.

ప్రభుత్వము ద్వారా అధికారములను వినియోగించేందుకు మార్గదర్శక సూత్రములను జారీచేయుటకు నాబ్‌కాన్స్ సిఫారసు చేసినందున మరియు సంఘములు లేదా సంఘముల తరగతిని మాత్రమే మినహాయించుటకు ప్రస్తుత నిబంధన వీలు కల్పిస్తుంది. అయితే వ్యక్తులకు మాత్రము కాదు. అందువలన చట్టము యొక్క 123వ పరిచ్ఛేదమును సవరించుటకు ప్రతిపాదించబడినది.

గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన 24-02-2022 నాడు జరిగిన సమావేశపు పరిశీలనాంశములలో, పిఏసిఎస్‌ల ద్వారా రైతులకు పరపతి సేవలు పూర్తి స్థాయిలో సమకూర్చేందుకు సహకార పరపతి రూపకల్పనలో సూచనలు, ఆర్‌బికె, పిఏసిలు మరియు డిసిసిబిల ఏకీకరణకు ఆదేశాలను ఇవ్వడమయింది. ఏకీకరణపై ఆ విధముగా ఏర్పాటు చేయబడిన టాస్కుఫోర్సు కమిటీ, సహకార రంగము యొక్క మేనేజింగు కమిటీలలో వృత్తి నైపుణ్యముగల వారిని చేర్చేందుకు గల ప్రతిపాదనను ఆమోదించడం జరిగింది.

వృత్తి నైపుణ్యముగల వారితో పిఏసిలు మరియు డిసిసిబిల యొక్క డైరెక్టర్ల బోర్డు ఏర్పాటు పాలనలో నాణ్యతను పెంపొందిస్తుంది. బదులుగా ఇది వాణిజ్య బ్యాంకులు మరియు ఆర్‌ఆర్‌బీలతో పోటీపడడానికి సహకార పరపతి సంఘాలను బలోపేతం చేస్తుంది.

అందుచేత, ఈ బిల్లు పై చర్యను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

**కాకాణి గోవర్ధన్ రెడ్డి,**

వ్యవసాయం, సహకార, మార్కెటింగ్ మరియు

ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 5, 8, 9 మరియు 10 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

**కాకాణి గోవర్ధన్ రెడ్డి,**
వ్యవసాయం, సహకార, మార్కెటింగ్ మరియు
ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి.

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కాకాణి గోవర్ధన్ రెడ్డి,**
వ్యవసాయం, సహకార, మార్కెటింగ్ మరియు
ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.